# ఘనంగా సీవీబీవీ సుబ్బారావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



**కడప,జూన్21.అక్షర టైమ్స్:-** ఉపాధ్యాయ వృత్తిలో 42 సంవత్సరాలుగా విశేషమైన సేవలు అందించి పదవీ విరమణ పొందిన సీవీబీవీ సుబ్బారావు పిఎస్హెచ్ఎం ని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల,పోరుమామిళ్ల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మరియు సోదర సంఘ నాయకులు, బంధుమిత్రులు కలిసి వాసవి కళ్యాణ మండపం పోరుమామిళ్ల నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుబ్బారావు అనేక పాఠశాల అభివృద్ధిలో పిల్లలకు చదువు నేర్పించడంలో క్రమశిక్షణతో పాటు సమయపాలన పాటిస్తూ తనదైన శైలిలో విద్యాబుద్ధులు నేర్పటం జరిగింది.1984 లో ప్రారంభమైన ఉద్యోగ జీవితం 2026 వరకు నిర్విరామంగా కొనసాగుతూ..మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోరుమామిళ్ల నందు మే 31 న పదవీ విరమణ పొంది నేడు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆత్మీయులందరి మధ్య అభినందనలు అందుకోవడం సంతోషదాయకం. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జీ. రాజశేఖర్ రెడ్డి,ఎస్ కె. షఫీ,(రూ×ఖీజుూ) జాతీయ కార్యదర్శి రమణారెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి, చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, బొల్లు రామ మోహన్, రచయిత, సంఘ బాధ్యులు వివి. కృష్ణారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి యూ. సుబ్రహ్మణ్యం చెన్నయ్య, భాస్కర్ రెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు, వాకా చంద్రశేఖర్, పుల్లయ్య, చంద్రహాస రెడ్డి, వెంకటరెడ్డి తదితర ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర ఉపాధ్యాయ వృత్తి లో పనిచేయడం సంతోషదాయకం అని కొనియాడారు.. కుటుంబ సభ్యులు శశికళ, వారి కుమార్తె వైష్ణవి, అల్లుడు రఘునందన్ మరియు వారి బంధుమిత్రులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల ప్రాంత అభిమానులు, శిష్యులు ఘనంగా సత్కరించారు





కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా


## యోగాతో ఆరోగ్యం పాఠశాలలో యోగా అంశంపై పోస్టర్ డ్రాయింగ్ పోటీ

### జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి



**చక్రాయపేట,జూన్21.అక్షర టైమ్స్:-** మండలంలోని ఉప్పలవాండ్లపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ ఫర్ హెల్త్ -- యోగా అట్ స్కూల్ అంశంపై పోస్టర్ డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి ఎం. సుశాంత్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రూ.1000 నగదు బహుమతితో పాటు ఎస్సీఈఆర్టీ వారి యోగా సర్టిఫికెట్ను పొందారు. కడప మున్సిపల్ కమిషనర్ భావన చేతుల మీదుగా విద్యార్థి సుశాంత్కు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థి సుశాంత్ను, డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్ కేదార్నాథ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి






**బద్వేల్,జూన్21.అక్షర టైమ్స్:-** బద్వేల్ పట్టణం నాలుగు రోడ్ల కూడలి నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు.అనంతరం అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి యోగాసనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ , బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా సాధకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనంవారిపల్లె గ్రామంలో విందు కార్యక్రమములలో పాల్గొన్న నల్లేరు విశ్వనాథ రెడ్డి



**కాశినాయన,జూన్21.అక్షర టైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం శ్రీ అవధూత కాశినాయన మండలం లోని ఆనంవారిపల్లె గ్రామంలోని శ్రీ పట్టాభి రామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా, గ్రామ పెద్దలు మరియు ముఖ్యుల ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ., ఆనంవారి పల్లె గ్రామ ప్రజలు, పెద్దలు చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## యోగాంధ్ర-2026 కార్యక్రమం ముగింపు

### యోగాతో ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన



**వేంపల్లె,జూన్21.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ), స్థానిక పట్టణంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో యోగాంధ్ర--2026 కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. గత కొన్ని రోజులుగా నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, రోగులు, వారి సహాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరి రోజు నిర్వహించిన కార్యక్రమంలో కూడా పెద్ద సంఖ్యలో సిబ్బంది, ఇతరులు పాల్గొని యోగా సాధన చేశారు. యోగాంధ్ర--2026 నోడల్ అధికారి డా. ఎస్.ఎస్. రజత ఆధ్వర్యంలో, వైద్య సూపరింటెండెంట్ డా. సునీత పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు, ప్రజలకు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది, రోగులు, ఇతర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలు







### కడప ఉప విద్యాశాఖాధికారి జి.రాజగోపాల్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా

### పదిలో ప్రతిభావంతులకు యుటిఎఫ్ "పురస్కారం"

**బద్వేల్,జూన్21.అక్షర టైమ్స్:-** బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలేనని కడప ఉప విద్యాశాఖ అధికారి జి.రాజగోపాల్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా లు పేర్కొన్నారు.ఆదివారం ఉదయం బద్వేలు పట్టణంలోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) బద్వేలు ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ అధ్యక్షతన ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జి.రాజగోపాల్ రెడ్డి, బి.లక్ష్మీరాజా లు మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి నూతన ఒరవడిని సృష్టించారని పేర్కొన్నారు. సరైన అవకాశాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అద్భుతాలు సృష్టించగలరన్నారు. పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికలతో పాటు, ఉపాధ్యాయుల ప్రత్యేక కృషి ప్రశంసనీయమైనదన్నారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో జీవిత లక్ష్యాన్ని సులభంగా చేరుకుంటారన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి ప్రభుత్వ పాఠశాలల పట్ల కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నచూపు చూస్తున్నారని, ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు వారికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలు నేడు నాణ్యమైన విద్యకు, విలువల బోధనకు, క్రీడా మరియు సాంస్కృతిక ప్రతిభా వికాసానికి కేంద్రాలుగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులదేనన్నారు. పదవ తరగతిలో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రచార ఆర్భాటంతో విద్యార్థులను ఆకర్షిస్తూ ఫీజు పేరుతో లక్షలాది రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు. కార్పొరేట్ విద్యా సంస్థలు సాధించిన ర్యాంకులు పొసైన వారి వివరాలను మాత్రమే ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటారే తప్ప, ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను ప్రకటించే ధైర్యం కార్పొరేట్ విద్యాసంస్థలకు లేదన్నారు. విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడేది ప్రభుత్వ పాఠశాలలేనని వారు పేర్కొన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్నదని తెలిపారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతి ఏడాది మోడల్ పేపర్స్ రూపొందించి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను పొందడానికి దోహదపడుతున్నదని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఆణిముత్యాలను సమాజానికి పరిచయం చేయడంతో పాటు వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.బద్వేలు, గోపవరం మండల విద్యాశాఖాధికారులు ఎస్.మల్లిక, పి.రఘురామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సాధించిన పరీక్షా ఫలితాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచేవిగా ఉన్నాయన్నారు. బోధనలో నైపుణ్యం, వృత్తిలో అనుభవం, తగిన విద్యార్హతలు కలిగిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే చక్కగా బోధించగలరనే విశ్వాసం ఈ ఫలితాల ద్వారా మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే అద్భుత అవకాశాలు వారి సొంతమని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా సామాగ్రి, నాణ్యమైన భోజనం తోపాటు, సమరూప దుస్తులు అందజేస్తున్నారని, భవిష్యత్తులో కృత్రిమ మేధో ఆధారిత విద్య అందుబాటులోకి వస్తున్నదన్నారు. ప్రజలు కార్పొరేట్ మోజులో పడి లక్షలాది రూపాయలు నష్టపోకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం నిరంతరం పాటుపడుతున్న యుటిఎఫ్ కృషి శ్లాఘనీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు యుటిఎఫ్ పక్షాన మెమెంటో తోపాటు శాలువా, ఫైల్, సర్టిఫికెట్ లను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ జెఎసి చైర్మన్ టి.నరసింహారెడ్డి, యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి బద్వేలు, గోపవరం మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి.పెంచలయ్య, టి.శ్రీనివాసులు, పి.మురళి దేవి, జి.విజయ కుమారి, ఓ.సుభాష్ చంద్రా రెడ్డి, కె.సత్యానంద రెడ్డి, గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ కె.రమాదేవి, యుటిఎఫ్ అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీర దాసరి క్రిస్టఫర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్ బి.ఓబన్న జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రామయ్య, సి.హెచ్.సాగర్, పాలా శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### యోగా తో శారీరక, మానసిక ఆరోగ్యం : ప్రిన్సిపాల్ డా"ఉషశ్రీ






**వేంపల్లె,జూన్21.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకే భూమి.. ఒకే ఆరోగ్యం కోసం యోగా అనే థీమ్తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని తెలిపారు. అనంతరం పీడీ తేజేంద్ర, యోగా ట్రైనర్ శ్రీరాములు రెడ్డి తాడాసనం, వృక్షాసనం, పద్మాసనం, భుజంగాసనం, నటరాజాసనం తదితర యోగాసనాలను ప్రదర్శించి విద్యార్థులతో చేయించారు. అనులోమ-విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులను వివరించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద తుంబళం బీసీ హాస్టల్ పున:ప్రారంభించాలి : డివైఎఫ్ఐ డిమాండ్

### 45 ఏళ్ల చరిత్ర కలిగిన హాస్టల్ ను తిరిగి ప్రారంభించాలంటూ స్థానికులు ఆందోళన




**ఆదోని,జూన్21.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామంలోని బిసి హాస్టల్ను తిరిగి అదే ప్రాంతంలో పున: ప్రారంభించాలని డివైఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 45 ఏళ్ల క్రితం స్థాపించబడిన ఈ హాస్టల్ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 100 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హాస్టల్లో ఇతర ప్రాంతానికి తరలించడం వల్ల పెద్ద తుంబళంమరియు పరిసర గ్రామాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కూడా హాస్టల్లో తిరిగి పెద్ద తుంబళం లో ప్రారంభించాలని కోరుతున్నారని డివైఎఫ్ఐ నాయకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ హాస్టల్ ను వెంటనే పున: ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### ఆర్టీసీ కంట్రోలర్కు వినతిపత్రం అందజేత

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె,జూన్21.అక్షర టైమ్స్:-**ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ను పరిశీలించిన ఆయన, ఆర్టీసీ కంట్రోలర్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ వేంపల్లి నుంచి కడప, పులివెందుల, ప్రొద్దుటూరు, రాయచోటి, తిరుపతి, చెన్నై తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, వ్యాపారులు, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. గతంలో పలుమార్లు ప్రయాణికులకు సంబంధించిన విలువైన వస్తువులు చోరీకి గురైన ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, సురేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈరన్న స్వామి ఆలయం నందు యోగ డే కార్యక్రమం





**కౌతాళం,జూన్21.అక్షర టైమ్స్:-** శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానం,ఉరుకుంద నందు ఇంటర్ నేషనల్ యోగ డే జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించ తలపెట్టిన్నందున డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామము, మరియు ధ్యానము మొదలైన కార్యక్రమములను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొనడమైనది.

# రేపు ప్రజా సమస్యల వేదిక

### ఉదయం 9:30 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహణ



**నంద్యాల,జూన్21.అక్షర టైమ్స్:-** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జూన్ 22న (సోమవారం) జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల నుంచి కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా స్థాయి వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## నీట్(NEET)2026 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్



**నంద్యాల,జూన్21.అక్షర టైమ్స్:-** ఆదివారం మధ్యాహ్నం నుండి 05 పరీక్ష కేంద్రాలలో నీట్ (చీజుజు) పునః పరీక్ష 2026 ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పరీక్షా కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నంద్యాల బొమ్మలసత్రం వద్దగల గవర్నమెంట్ డిగ్రీ మరియు జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల బాలికల హై స్కూల్,గిరినాథ్ సెంటర్ వద్దగల పాలిటెక్నిక్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ఉన్నతాధికారితో పాటు సరిపడా సిబ్బందిని నియమించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు వంటి నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకుండా పోలీస్ అధికారులు సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని,పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, పరీక్షా ప్రశాంతంగా, సజావుగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, డ్రోన్ పెట్రోలింగ్ తో పాటు సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్ బృందాల ద్వారా నిరంతర నిఘా మరియు పర్యవేక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ కుమారి ఎం. జావళి, స్పెషల్ బ్రాంచ్ అధికారులు శ్రీనివాసరెడ్డి,మల్లికార్జున గుప్తా,రూరల్ తహసీల్దార్ శ్రీవాణి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నంద్యాల,జూన్21.అక్షర టైమ్స్:-** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పార్కు నందు రావుస్ విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొనడం జరిగినది. యోగ అనేది ప్రతి ఒక్కరికి ఆరోగ్యము మెరుగుపడటానికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఏకాగ్రత పెంచుతుందని, మానసిక ఉల్లాసంగా ఉండడానికి కృషి చేస్తుందని, విద్య పైన ఏకాగ్రతని పెంచుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల మరియు కళాశాల నందు విద్యార్థుల చేత యోగా కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహించాలని యాజమాన్యాలను కోరారు. ఈ సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు వందల మంది విద్యార్థుల చేత ప్రదర్శనగా వెళ్లి యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య మరియు సుబ్రహ్మణ్యం తెలిపారు. యోగా కార్యక్రమము విద్యార్థుల కే కాకుండా ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని ఎన్నో రకాల రోగాల నుండి సులభంగా బయటపడవచ్చునని సుంకయ్య ప్రిన్సిపల్ సుంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం వార్డెన్ రాజమండ్రి జూనియర్ లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## RBI కీలక నిర్ణయం
## భారత్‌కు టన్నుల టన్నుల బంగారం!




రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశాలు తమ విదేశీ బంగారు నిల్వల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. ఈ క్రమంలో భారత రిజర్వ్ బ్యాంక్ తన మొత్తం బంగారంలో 77 శాతం స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం కాదు, వ్యూహాత్మక భద్రతా చర్య.అమెరికా ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, అలాగే రష్యా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాలు తమ విదేశీ ఆస్తుల భద్రతపై కొత్తగా ఆలోచించడం ప్రారంభించాయి. ముఖ్యంగా బంగారు నిల్వల విషయంలో విదేశాల్లో ఉంచడం సురక్షితమా? అనే ప్రశ్న కేంద్ర బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ సహా అనేక దేశాలు తమ బంగారాన్ని స్వదేశానికి తిరిగి తీసుకువస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశం వద్ద ఉన్న మొత్తం బంగారు నిల్వల్లో దాదాపు 77 శాతం ప్రస్తుతం దేశీయంగానే నిల్వ ఉంది. మొత్తం 880.52 టన్నుల బంగారంలో సుమారు 680 టన్నులు భారత్‌లో ఉండగా, మిగతా భాగం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వంటి విదేశీ సంస్థల వద్ద ఉంది. కేవలం ఆరు నెలల్లోనే 104 టన్నులకుపైగా బంగారాన్ని భారత్‌కు తిరిగి తీసుకురావడం ఈ మార్పు వేగాన్ని చూపిస్తోంది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, వ్యూహాత్మక భద్రతా చర్యగా కూడా భావిస్తున్నారు. రష్యాపై పాశ్చాత్య ఆంక్షలు, ఆఫ్ఘనిస్తాన్ విదేశీ ఆస్తుల నిలిపివేత వంటి ఘటనలు, విదేశాల్లో ఉన్న నిధులు రాజకీయ పరిస్థితుల కారణంగా ఎప్పుడైనా నిలిచిపోవచ్చనే భయాన్ని పెంచాయి. అందుకే కేంద్ర బ్యాంకులు తమ బంగారంపై ప్రత్యక్ష నియంత్రణ కలిగి ఉండాలని కోరుకుంటున్నాయి. గతంలో లండన్ వంటి నగరాల్లో బంగారం నిల్వ చేయడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం. అక్కడి మార్కెట్ల ద్వారా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేయడం, అమ్మడం, తాకట్టు పెట్టడం సులభంగా ఉండేది. కానీ ఇప్పుడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారడంతో, లిక్విడిటీ కంటే సార్వభౌమ భద్రతకు దేశాలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయి.

# రెండేళ్ల పాలన పూర్తి-అభివృద్ధి దిశలో ముందడుగు







**ఆదోని,జూన్21.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" పేరుతో ఆదోని నియోజకవర్గంలో నిర్వహించిన విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి కె.మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి , తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు , జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి బలమని, రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి పక్షాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాయని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల నినాదాల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ విజయోత్సవ సభ కూటమి పార్టీల ఐక్యతకు, ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందె శారద, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్య నారాయణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మైనార్టీ నాయకులు అప్సర్ భాష, శ్రీకాంత్ రెడ్డి, బుద్ధారెడ్డి, కునిగిరి నీలకంఠ, విట్టా రమేష్ అయ్యా, జనసేన నాయకులు పట్టణ అధ్యక్షులు రేణువర్మ, పులి రాజు, రాజశేఖర్, మరియు మూడు పార్టీల కూటమి నేతలు కార్యకర్తలు ప్రజలు తదితరులుపాల్గొన్నారు,

# అన్నదాత సుఖీభవ రైతు ఖాతాల్లో నిధులు జమ

### 46,85,000 రైతు ఖాతాలోకి 3,125 రూ కోట్లు నిధులు జమ

### కూటమి ప్రభుత్వం ఘనత ఎమ్మెల్యే పార్థసారథి




**ఆదోని,జూన్21.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం బల్లేకల్ గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో తొలి విడత నిధుల జమ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46,85,000 రైతు ఖాతాల్లో 3125 కోట్ల రూ ?నిధులు జమ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలతో పాటు కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల చొప్పున మొత్తం రూ.7 వేల ఆర్థిక సాయాన్ని అందించడం ద్వారా రైతులకు సాగు పెట్టుబడుల భారం తగ్గుతుందన్నారు. రైతు కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, ఎరువులు, పంటల మార్కెటింగ్, విద్యుత్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇతర నాయకులు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంటల బీమా, సాగునీటి సదుపాయాలు, మద్దతు ధరలు, పెట్టుబడి సాయం వంటి పథకాల ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంపై హర్షం వ్యక్తం చేశారు. సాగు ప్రారంభ సమయంలో అందిన ఈ నిధులు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు డీలర్ గిడ్డయ్య, బంగారయ్య, లక్ష్మిరెడ్డి, బసవరాజు, వెంకటేష్, గోవిందు, రామదాసు, వ్యవసాయ అధికారులు బాలవర్ధిరాజు, సుధాకర్, సచివాలయం అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు.తదితరులు పాల్గొన్నారు.

# కేవలం 20 నిమిషాల్లో రూ. 1.75 కోట్లు.!
# లాటరీ, బెట్టింగ్ కాదు ఎలానో తెలిస్తే మతిపోతుంది





మీ ట్రేడింగ్ అకౌంట్‌లో పొరపాటున కోట్లు కనిపిస్తే ఏం చేస్తారు? భయం వేస్తుందా లేక అదృష్టం అనుకుంటారా? మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే ట్రేడర్ అకౌంట్‌లో ఒకరోజు అకస్మాత్తుగా రూ. 40 కోట్ల మార్జిన్ ప్రత్యక్షమైంది. ఇది బ్రోకర్ చేసిన చిన్న పొరపాటే అయినా, ఓ వ్యక్తి తన తెలివితేటలతో రూ. 1.75 కోట్ల లాభంగా మార్చుకున్నాడు.

ఈ కేసు 2022లోది.. కానీ లీగల్ బ్యాటిల్‌లో గెలవడానికి నాలుగేళ్లు పట్టింది. ఈ ఏడాది జనవరిలో కథ సుఖాంతమైంది. మరి అదేంటంటే.. స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసే ప్రతి ఒక్కరికీ ఒక కల ఉంటుంది.. "ఒక్కసారి పెద్ద మొత్తంలో క్యాపిటల్ చేతికి వస్తే బాగుండు" అని. 2018లో మహారాష్ట్రకు చెందిన రాజ్ గురు అనే సామాన్య ట్రేడర్ విషయంలో ఆ కల నిజమైంది. కాకపోతే అది అతనికి అదృష్టమో లేక విధి ఆడిన వింత నాటకమో అర్థం కావడానికి అతనికి కొంచెం సమయం పట్టింది.

**1 / 5**

ఒకరోజు ఉదయం రాజ్ గురు తన కోటక్ సెక్యూరిటీస్ అకౌంట్ ఓపెన్ చేయగానే, కళ్లు బైర్లు కమ్మే అంకె కనిపించింది. అకౌంట్‌లో ఏకంగా రూ. 40 కోట్ల మార్జిన్ ఉంది! అది సిస్టమ్ లోపమని అతనికి తెలుసు, కానీ ఆ అవకాశాన్ని వదులుకోవాలనుకోలేదు. వెంటనే బ్యాంక్ నిఫ్టీ ఆప్షన్స్‌లో భారీ లాట్ సైజుతో ట్రేడ్ మొదలుపెట్టాడు.

**2 / 5**

మొదటి ట్రేడ్‌లో రూ. 50 లక్షల లాస్! ఏ సామాన్యుడైనా సరే ఆ నష్టానికి వణికిపోయి ట్రేడింగ్ ఆపేస్తాడు. కానీ రాజ్ గురు డీలా పడలేదు. తన ట్రేడింగ్ నైపుణ్యాన్ని నమ్ముకుని రెండో ట్రేడ్ చేశాడు. ఫలితం? కేవలం 20 నిమిషాల్లో రూ. 2.25 కోట్ల ప్రాఫిట్! నెట్ ప్రాఫిట్ రూ. 1.75 కోట్లు.

**3 / 5**

లాభం రాగానే బ్రోకరేజ్ సంస్థ అలర్ట్ అయ్యి మార్జిన్ బ్లాక్ చేసింది. "ఆ ప్రాఫిట్ మాది, అది మా సిస్టమ్ తప్పిదం వల్ల వచ్చింది" అని కోటక్ వాదించింది. కానీ రాజ్ గురు వెనక్కి తగ్గలేదు. "సిస్టమ్ తప్పు మీది కావచ్చు, కానీ ట్రేడ్ చేసింది నేను, రిస్క్ తీసుకుంది నేను. నష్టం వస్తే మీరేం చేసేవారు?" అని ప్రశ్నించాడు. ఈ వివాదం బొంబాయి హైకోర్టుకు చేరింది.

**4 / 5**

కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ గురు తరపున అద్భుతంగా వాదించారు. ట్రేడింగ్ అనేది హ్యాకింగ్ కాదు, అది ఒక నైపుణ్యం అని స్పష్టం చేశారు. మార్కెట్‌లో 99 శాతం మంది నష్టపోతుంటే, తన టాలెంట్‌తో ప్రాఫిట్ సంపాదించిన రాజ్ గురుకు ఆ డబ్బు చెందాలని కోర్టు తీర్పునిచ్చింది.

## సామాన్యుడికి షాకింగ్ న్యూస్..
## కేంద్రం చెబుతున్నది నిజమవుతుందా?




ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో, దేశీయంగా ఇంధన ధరల పెంపు అనివార్యమని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే పెరిగే అవకాశం ఉందని సంకేతాలు వెలువడుతున్నాయి.

**ధరల పెంపునకు గల కారణాలు:**

ముడిచమురు ధరల పెరుగుదల: అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం వల్ల చమురు శుద్ధి సంస్థల పై అదనపు భారం పడుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్ల చమురు దిగుమతులు మరింత ఖరీదైనవిగా మారుతున్నాయి.

భూరాజకీయ ఉద్రిక్తతలు: గ్లోబల్ మార్కెట్‌లో జరుగుతున్న భౌగోళిక రాజకీయ మార్పులు చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి.

**ప్రభుత్వ వర్గాల వాదన**

ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ధరల పెంపును ప్రస్తుతానికి తోసిపుచ్చలేము. ధరలను పెంచకుండా ఎంతకాలం నియంత్రించగలమనేది చమురు సంస్థల ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. వినియోగదారులపై భారం తగ్గించేందుకు పన్నుల తగ్గింపు వంటి చర్యలను ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలించకపోతే ధరల పెంపు అనివార్యం కావచ్చు.

**సామాన్యుడిపై ప్రభావం**

ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే, అది రవాణా రంగంపై నేరుగా ప్రభావం చూపుతుంది. తద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. ఈ ధరల పెంపుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు చూస్తుంటే వాహనదారులకు భారం తప్పేలా లేదు. ప్రభుత్వం పన్నులు తగ్గించి ఉపశమనం కలిగిస్తుందో లేదో వేచి చూడాలి.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో కొత్త రూల్స్
## ఇక నుంచి అలా చేస్తే కుదరదు మరింత కఠినతరం!




ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్‌దవెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు..ప్రతి నెలా మొదటి తేదీన చమురు కంపెనీలు గ్యాస్ ధరలు, పంపిణీ నిబంధనలను సమీక్షిస్తుంటాయి. ఈ క్రమంలో 2026 మే 1 నుండి ఇండేన్‌భారత్ గ్యాస్ , హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు సంబంధించి కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సాధారణంగా ప్రతి నెల 1న గ్యాస్ సిలిండర్ ధరలు మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఆధారంగా వాణిజ్య మరియు గృహ అవసరాల సిలిండర్ ధరలలో సవరణలు జరిగాయి. ప్రస్తుత నెలలో వాణిజ్య సిలిండర్ల ధరల్లో కొంత మేర మార్పు ఉండే అవకాశం ఉంది.

**2. డెలివరీ అథెంటికేషన్ కోడ్ (DAC):**

సిలిండర్ బుకింగ్ చేసినప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చేలేదా ణూజ ఇప్పుడు మరింత తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ వచ్చినప్పుడు ఈ కోడ్ చెబితేనే సిలిండర్ అందజేస్తారు. దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్ తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

పెట్రోల్, డీజిల్ ధరలు.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..

**3. కేవైసీ (ఖ్జ) అప్‌డేట్:**

చాలా కాలంగా గ్యాస్ కనెక్షన్ వాడుతున్న వారు, ఆధార్, ఈ-కేవైసీ పూర్తి చేయని వారి కోసం నిబంధనలు కఠినతరం చేశారు. కేవైసీ అసంపూర్తిగా ఉంటే సబ్సిడీ ఆగిపోయే ప్రమాదం ఉంది. మే నెలలో దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించే అవకాశం ఉంది.

**4. బుకింగ్ యాప్స్, పోర్టల్స్:**

ఇప్పుడు వినియోగదారులు వాట్సాప్ (ఔష్ఠ్ఘ్రాజూజూ), వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయడాన్ని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లింపులు చేసే వెసులుబాటును మరింత సరళతరం చేశారు.

మీరు చేయవలసినవి:

మీ గ్యాస్ కనెక్షన్‌కు మొబైల్ నంబర్ లింక్ అయ్యిందో లేదో సరిచూసుకోండి.